రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో

రామ రామ నంది ఉయ్యాలో రాగమేత్తరాదు ఉయ్యాలో

నెత్తిమీద సూర్యుడా ఉయ్యాలో నేలవన్నె కాడ ఉయ్యాలో

పాపిటలో చంద్రుడా ఉయ్యాలో బలాకుమరుడా ఉయ్యాలో

పెద్దలకు వచ్చింది ఉయ్యాలో పెత్తరామాసము ఉయ్యాలో

బాలలకు వచ్చింది ఉయ్యాలో బతుకమ్మ పండుగ ఉయ్యాలో

తెల్ల తెల్లయి గుళ్ళు ఉయ్యాలో తెల్లయమ్మ గుళ్ళు ఉయ్యాలో

పన్నెండేండ్ల కింద ఉయ్యాలో పాడుబడ్డ గుళ్ళు ఉయ్యాలో

తెల్లయి వేములవాడ ఉయ్యాలో రాజన్న గుళ్ళు ఉయ్యాలో

నల్ల నల్లయి గుళ్ళు ఉయ్యాలో నల్లయమ్మ గుళ్ళు ఉయ్యాలో

నల్లయి నల్గొండ ఉయ్యాలో నరసింహ గుళ్ళు ఉయ్యాలో

పచ్చ పచ్చయి గుళ్ళు ఉయ్యాలో పచ్చయమ్మ గుళ్ళు ఉయ్యాలో

పచ్చయి పరకాన ఉయ్యాలో మల్లన్న గుళ్ళు ఉయ్యాలో

పర్వతాల మల్లన ఉయ్యాలో పదములు సెలవయ్య ఉయ్యాలో

రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో

http://sakalam.org